క్లుప్తంగా

రైతుబీమాకు దరఖాస్తుల స్వీకరణ



పాన్‌గల్: 2023 జూన్18వ తేదీ వరకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తులు చేసుకోవాలని ఏఈఓ లింగస్వామి రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని శాగాపూర్‌లో రైతు బీమాపై అవగాహన కల్పించి రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. నూతన పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన రైతులు 18ఏళ్ల నుంచి 59 ఏళ్ల వయస్సు కలిగిన వారు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు జిరాక్స్‌తో ఈనెల 5వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తులు అందజేయాలన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి



పాన్‌గల్: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కార్యాలయం సబార్డినేటర్ (అటెండర్) ఇమాముద్దీన్ పదవీ విరమణ కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. ఉద్యోగి తన విధుల్లో చేసిన కార్యక్రమాలు చిరకాలం గుర్తుంటాయన్నారు. పీహెచ్‌సీలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ పొందిన ఇమాముద్దీన్‌ను దంపతులను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఏరియా ఆస్పత్రి ఆర్‌ఎంఓ రాజ్‌కుమార్, డాక్టర్లు రాకేష్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, వంశీకృష్ణ, రాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

డ్రం సీడర్ పద్ధతిపై రైతులకు అవగాహన



మదనాపురం: మండలంలోని అజ్జకొల్లులో సోమవారం రైతు కృష్ణకుమార్‌రెడ్డి పొలంలో వరి డ్రం సీడర్ పద్ధతిలో వరి సాగుపై ఏఈఓ అనిత రైతులకు అవగాహన కల్పించారు. ఈ పద్ధతి ద్వారా విత్తనాలు విత్తితే పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చని, వరుసల మధ్య ఖాళీలు ఉండడంతో గాలి, వెలుతురు తగిలి చీడపురుగుల బారి నుంచి పంటను కాపాడుకోవచ్చన్నారు. దీంతో పాటు కూలీల కొరతను అధిగమించొచ్చని వివరించారు.

బీఎస్పీతోనే బహుజన రాజ్యం



పెబ్బేరు: మండలంలోని తిప్పాయిపల్లిలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాయకులు ఇంటింటికీ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశాలు, మహనీయుల ఆశయాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేయడం లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. యువత మేల్కొని దొరల పాలనకు ఓటుతో బుద్ధి చెప్పాలని, రాబోయే రోజుల్లో రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సీఎం చేయాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత



పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములకు చెందిన విద్యార్థులు చదువుకోవడానికి వేరే ఊరు వెళ్లేందుకు బస్సు పాస్‌లకు అయే ఖర్చు రూ.10 వేలను సర్పంచ్ సత్యనారాయణయాదవ్ టీఎస్‌ఆర్టీసీ విలేజీ బస్ ఆఫీసర్ జీఎన్ గౌడ్‌కు చెల్లించారు. కార్యక్రమంలో ఆంజనేయులు, బాలస్వామి, చంద్రాయుడు, రాములు, కురుమన్న, కిషోర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

పెబ్బేరు: పట్టణ కేంద్రంలోని చెలిమిల్ల అంబేడ్కర్‌నగర్‌కు చెందిన కృష్ణయ్య కిరాణంలో మద్యం అమ్ముతుండగా సోమవారం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. పట్టణ కేంద్రంలోని కిరాణం షాపులో మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు తనిఖీ చేయగా రూ.10వేల విలువ గల మద్యం బాటిళ్ల దొరికాయి. మండలంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్టు షాపులు, కిరాణం షాపులను తనిఖీలు చేస్తామని, మద్యం దొరికితే కేసులు నమోదు చేస్తామని ఎస్‌ఐ జగదీశ్వర్ హెచ్చరించారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా?



మాట్లాడుతున్న వాకిటి శ్రీధర్

వనపర్తి: తొమ్మిదేళ్ల ఏళ్లలో పాలనలో నియోజకవర్గంలో మంత్రి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధి కళ్ల ముందు కనిపిస్తున్నా ప్రతిపక్ష నాయకులు చూడలేని దుస్థితిలో ఉన్నారని బీఆర్‌ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ దుయ్యబట్టారు. గతంలో పదవులు అనుభవించిన మీరు నియోజకవర్గాన్ని ఎంత మేరకు అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుసన్నారు. ఎల్లకాలం నటనలతో ప్రజలను మభ్యపెట్టలేరని, ప్రజలు చైతన్యం అయ్యారనే విషయాన్ని మాజీ మంత్రి చిన్నారెడ్డి గుర్తించుకుంటే మంచిదని హితువు పలికారు. సోమవారం మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెడికల్, ఇంజనీరింగ్, ఫిషరీస్, అగ్రికల్చర్ కళాశాలలు తెచ్చింది అబద్ధమా అని ప్రశ్నించారు. రహదారుల విస్తరణ, లక్ష ఎకరాలకు సాగునీరు కనపడట్లేదా అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు, తర్వాత అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్, మంత్రి పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చెర్మన్ పలుస రమేష్‌గౌడ్, మున్సిపల్ చెర్మన్ గట్టు యాదవ్, రాములు యాదవ్, అరుణ్‌ప్రకాశ్, పరంజ్యోతి, జోహెడ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లుడొచ్చాడు..!

వనపర్తి: రానున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎన్నికల సమన్వయకర్తగా మంత్రి నిరంజన్‌రెడ్డి అల్లుడు వంగూరు ప్రమోద్‌కుమార్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. మామను గెలిపించేందుకు నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలను ఆయన సమర్థవంతంగా ముందుకు నడిపించాలనే మంత్రి వ్యూహరచనతో అల్లుడి దింపినట్లు పార్టీ కేడర్ చర్చించుకుంటున్నారు.

బాధితులకు అండగా 'రెడ్‌క్రాస్'



బాధితులకు సామగ్రి అందజేస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములకు చెందిన బండారు రాముడు, గంధం కాశీ, మంగళి గోపాల్, బోయ నాగేష్, బోయ కైతు, దాడి జైపాల్‌రెడ్డి ఇళ్లు ఇటీవల కురిసిన వర్షాలకు పడిపోవడంతో పాటు కొందరివి పాక్షికంగా దెబ్బతిన్నాయి. విషయం తెలుసుకున్న జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ సభ్యులు సోమవారం గ్రామంలో పర్యటించి బాధితులకు టార్పాలిన్ కవర్లు, బెడ్‌షీట్లు, వంటసామగ్రిని రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ రాజేందర్‌కుమార్ బీఆర్‌ఎస్ మీడియా సెల్ కన్వీనర్ దాడి యోగానందరెడ్డితో కలిసి అందజేశారు. ఆపదలో మానవత దృక్పథంతో బాధితులను ఆదుకున్న రెడ్‌క్రాస్ సంస్థ వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గంధం విష్ణు, గోవర్ధన్‌రెడ్డి, శరత్‌కుమార్, రాములు, బాలస్వామి, వెంకటస్వామి, భీసన్న తదితరులు పాల్గొన్నారు.

పందులను గ్రామ శివారుకు తరలించాలి

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో పందులను పూర్తి స్థాయిలో తొలిగించాలని ప్రజలు, నాయకులు మూకుమ్మడిగా నినదించారు. సర్పంచ్ వెంకటరమణ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పందుల గురించి చర్చ జరుగుతుండగా ప్రజలు, వివిధ పార్టీల నాయకులు అందరు ఏకగ్రీవ తీర్మానం చేస్తూ భవిష్యత్తు బాగు కోసం గ్రామంలోని పందులను పూర్తి స్థాయిలో తొలిగించాలని కోరారు. గ్రామ పంచాయతీ ఎదుట నిరసన చేశారు. పలు సందర్భాల్లో పందులు మనుషులపై దాడులు చేశాయన్నారు. ఇళ్ల వద్ద వంట పాత్రలు బయటపెడితే పందులు వాటిని కలుషితం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన పంచాయతీ కార్యదర్శిపై దాడి చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా వెంటనే పందులను గ్రామం నుంచి తొలిగించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ



ఆత్మకూర్‌లో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందిస్తున్న సభ్యులు

ఆత్మకూర్: వాసవీక్లబ్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు సోమవారం నోట్‌పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ రీజియన్ చైర్మన్ రాముని నీలేష్, జోన్‌చైర్మన్ కల్వ రాఘవేంద్ర, క్లబ్ అధ్యక్షుడు నవీన్‌కుమార్, రామకృష్ణ, కార్యదర్శి పవన్, నాయకులు రామ్మోహన్, శ్రీకాంత్, సింగం ఉదయ్, రమేష్, వీణశ్రీ, అర్చణ, సుమశ్రీ, కమలమ్మ, మౌనిక, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని డీఎంఆర్‌ఎం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 400 మంది విద్యార్థులకు డీఎంఆర్‌ఎం ట్రస్ట్ ద్వారా నోట్ పుస్తకాలను సోమవారం అందించారని హెచ్‌ఎం బాలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు దేశాయి ప్రకాష్‌రెడ్డి, సౌజన్యారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పెబ్బేరు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మూడో విడుత నోట్ పుస్తకాలను సోమవారం పట్టణ కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ జయరాములు 21 పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరప్రసాద్‌రావు, నారాయణ, విజయ్‌కుమార్, ఇందిర, డాక్టర్ షేక్‌ఫరీద్ ఉన్నారు.

తొమ్మిదేళ్లుగా మైనార్టీలు గుర్తుకు రాలేదా?



పెద్దమారుర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

కొత్తకోట: సీఎం కేసీఆర్‌కు తొమ్మిదేళ్లుగా మైనార్టీలు గుర్తుకు రాలేదా అని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు సలీంఖాన్, ముజీప్, ఎండీ తాజ్ ప్రశ్నించారు. సోమవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీసీ బంధు, మైనార్టీ బంధు పేరుతో ఓట్ల రూపంలో లబ్ధి పొందేందుకు పథకాలు పెడుతున్నారన్నారని ఆరోపించారు. ఏళ్లు గడుస్తున్నా ప్రభుత్వా లు మారుతున్నా ముస్లింల జీవితాలు మాత్రం మారడం లేదని వాపోయారు. దేశంలో, రాష్ట్రంలో ముస్లింలకు మోసం చేసేందుకు బీజేపీ, బీఆర్‌ఎస్ కుట్రలు పన్నుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ పార్టీలను గుడ్డిగా నమ్మొద్దని, ముస్లింలకు చేయూతనిచ్చే పార్టీల తరఫున ఉండాలన్నారు.

చిన్నంబావి: గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ నాయకుడు చింతలపల్లి జగదీశ్వర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని పెద్దమారులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు డిక్లరేషన్‌లో భాగంగా ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ, భూమిలేని కూలీలకు రూ.12వేలు, ఆడబిడ్డలకు రూ. 500లకే సిలిండర్, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు వంటి పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్ధంసింగ్ చమర్‌కు నివాళి

వనపర్తి టౌన్: భారత స్వాతంత్య్ర పోరాటంలో ఎందరో యోధులు వీర మరణం పొందారని, కానీ చరిత్రలో కొందరే గుర్తింపు దక్కించుకున్నారని ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్‌ప్రకాశ్ అన్నారు. స్వాతంత్య్ర పోరాటంలో తెల్లోళ్ల గుండెల్లో తూటాలు దింపుతూ వీర మరణం పొందిన సర్దార్ ఉద్ధంసింగ్ చమర్ లాంటి ఎందరో పోరాట యోధులు కాలగర్భంలో కలిసి పోయారని వాపోయారు. సోమవారం సర్దార్ ఉద్ధంసింగ్ చమర్ వర్ధంతిని టీజేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి గిరిరాజాచారి, కౌన్సిలర్ బాషానాయక్, మండ్ల దేవన్న నాయుడు, బండలయ్య, పరమేశ్వరచారి, మురళీధర్‌చారి, మాధవచారి, గంగాధర్ చారి, నాగరాజు చారి, సత్యం చారి, కిరణ్ చారి పాల్గొన్నారు.

తాగునీటి బోరు మోటారు ప్రారంభం

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లితండాలో తాగునీటికి ఇబ్బంది ఉందని వైస్‌ఎంపీపీ వడ్డె శ్రీను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన నిధుల నుంచి బోరు వేసేందుకు అనుమతించారు. బోరులో నీళ్లు పుష్కలంగా పడటంతో సోమవారం మోటార్ బిగించారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు తండావాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంత మౌనిక, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌జీ, అంజినాయక్, కృష్ణయ్య, శేఖర్‌గౌడ్, హన్మంత్, రవీందర్‌గౌడ్, డీసీ రాములు, మురళి, సాయిలు, హోటల్ రాజు, రాము నాయక్, గోవర్ధన్‌నాయుడు, వడ్డె నాగరాజు, చిన్న నర్సింహ పాల్గొన్నారు.

బాధ్యులను శిక్షించాలి



ఆత్మకూర్/అమరచింత: మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులకు పాల్పడుతున్న వారిని కట్టడి చేయాలని కోరుతూ సోమవారం ఆత్మకూర్, అమరచింత మండలాల్లో క్రైస్తవులు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘటనకు బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్లు సింధూజ, చాంద్‌పాషకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పాస్టర్లు జర్మియా, విద్యాసాగర్, హ్యాపీపాల్, ధన్‌రాజు, ఏలియా, దివాకర్, ఇజ్రాయిల్, అశోక్‌కుమార్, డేవిడ్, సత్యానందం, ప్రవీణ్, జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సంక్షేమ ఫలాలు

వనపర్తి టౌన్: కేంద్రంలో ప్రధాని మోదీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరువ చేస్తేనే నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలు లబ్ధి పొందుతారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ అన్నారు. పాలమూరులోని వీరన్నపేటలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలన, అనంతరం కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సభకు సోమవారం జిల్లా కేంద్రం నుంచి పార్టీ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర పథకాలు అందక ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని, కేసీఆర్ అవినీతి పాలన అంతమైతేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో నారాయణ, కేతూరి బుద్ధన్న, వెంకటేశ్వర్‌రెడ్డి, బండారు కుమారస్వామి, పెద్దిరాజు, జ్ఞానేశ్వర్ యాదవ్, వెంకటేష్, సూగూరు రాము, రాయన్న, విక్రమ్, మహేష్, రాఘవేందర్ కుమార్, వినోద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



పాలమూరుకు బయలుదేరుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు

సమస్యలు పరిష్కరించకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం



చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు



పాన్‌గల్‌లో మాట్లాడుతున్న పుట్టా ఆంజనేయులు

పాన్‌గల్: పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని, లేకపోతే కార్మికులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెకు సోమవారం ఆయన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం 26 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016 అక్టోబర్‌లోనే సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా రాష్ట్రంలో అమలు చేయడం లేదన్నారు. కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 3వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలునాయక్, రాము, సుబ్బయ్య, నాగన్న, శివరాజ్, అంజిరెడ్డి, బాలస్వామి, సురేష్, మద్దిలేటి, నాగ్య, నాగమణి, చిట్టెమ్మ, నాగేంద్రమ్మ, నాగేషమ్మ పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని వనపర్తి మండల కేంద్రంలో కార్మికులు చేస్తున్న సమ్మె 26వ రోజుకు చేరుకుంది. సోమవారం ఎంపీడీఓ కార్యాలయం వద్ద కార్మికులు బొడ్డెమ్మలు ఆడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాశీంనగర్ ఎంపీటీసీ నాగరాజు కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, గోపాలకృష్ణ, పరమేశ్వరాచారి, మద్దిలేటి, రామచంద్రయ్య, శ్రీనివాసులు, హనుమంతునాయక్, చంద్రయ్య, నాగరాజు, రాజు ,మోహన్ నర్సమ్మ ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జీపీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు రాజు, చెన్నయ్య, రాములు, శ్రీనివాసులు, రాములు, హోసన్న, ప్రదీప్, తిరుపతయ్య, అంజి, ఖాదర్, చంద్రయ్య, నాగన్న, అమ్మపల్లి రాములు పాల్గొన్నారు.

స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

వనపర్తి టౌన్: స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలోని స్వీపర్ల రిలే నిరాహారదీక్ష శిబిరం నుంచి సమీకృత కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ మేరకు డీఈఓ కార్యాలయ అధికారికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాసన్న మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా స్వీపర్లు 36రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. స్వీపర్లు పాఠశాలల్లో రూ.1,623 జీతానికే పనిచేస్తున్నారని, ఏ ప్రభుత్వ సంస్థలో ఇంత తక్కువ జీతానికి ఎవ్వరూ పనిచేయరని గుర్తించాలని కోరారు. కనీస వేతన చట్ట ప్రకారం జీతం ఇవ్వాలని, రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో స్వీపర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి, ప్రధాన కార్యదర్శి ఖాజా పాషా, సభ్యులు చంద్రమ్మ, నాగమ్మ, సాయమ్మ, రషీద్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్‌ను ఆధునికీకరించాలి



జేసీ తిరుపతిరావుకు వినతిపత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వనపర్తి టౌన్: జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్‌కు పునరుద్ధీకరణ పనులు చేసి ఇండోర్ స్టేడియంగా మార్చాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్‌చందర్ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ తిరుపతిరావుకు వినతిపత్రం అందించారు. దీంతో పాటు మర్రికుంట మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ కాంట్రాక్టర్‌పై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అవసరం లేకున్నా అక్కడున్న నివాసాలను దౌర్జన్యంగా ఖాళీ చేయించి మినీ ట్యాంక్ బండ్ పేరుతో ఇసుక దందా చేస్తున్నారని జేసీకి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత జయరాములు పేరిట నిర్మించిన గెస్ట్ హౌస్‌ను జిల్లాల విభజన తర్వాత కలెక్టర్ క్యాంప్ ఆఫీస్‌గా మార్చారని, నేడు కొత్త సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మించడంతో కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ అక్కడికి మార్చారన్నారు. దీంతో ఖాళీగా ఉన్న గెస్ట్ హౌస్‌ను వెంటనే క్రీడాకారులకు అప్పగించడంతో పాటు నర్సింగాయపల్లిలో నిర్మించిన ఇండోర్ స్టేడియాన్ని వినియోగంలోకి తేవాలని కోరారు. కార్యక్రమంలో చీర్ల జనార్దన్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణబాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు సమ్మద్, వెంకటేష్, బొంబాయి మన్నెంకొండ, నాయకులు పెంటన్నయాదవ్, ఎల్లయ్య, రాములు, భాస్కర్, రోహిత్, నరసింహ, అబ్దుల్లా, నాగార్జున, వెంకటేష్, రవిసాగర్, నరేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే బంగారు భవిష్యత్



వనపర్తి టౌన్: చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య సూచించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు చట్టాలు, ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ర్యాగింగ్ చేయకూడదని, అందుకు పాల్పడితే కఠిన శిక్షలు పడటమే కాకుండా భవిష్యత్ నాశనం అవుతుందన్నారు. సర్టిఫికెట్లలో ప్రవర్తనపై స్టాంప్ వేస్తే ఉన్నత చదువులు చదవలేరని, ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు అవుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మద్దిలేటి, వైస్ ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ, కోర్టు సిబ్బంది శ్రీవర్ధన్‌రావు, శేఖర్ పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

పెబ్బేరు రూరల్: కొత్త ఓటరు నమోదుకు విధానంపై యువతకు అర్థమయ్యే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని అఖిల పక్ష ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేందర్‌గౌడ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సతీష్‌యాదవ్, జానంపేట రాముడు, గంధం కొండన్న, గంధం సుమన్, రమేష్, సుదర్శన్‌రెడ్డి, బాలపీర్ తదతరులు పాల్గొన్నారు.